# ఎన్నికలకు ఎంఐఎం సిద్ధం

**నరసరావుపేట, అక్టోబర్ 11 ప్రభాతవార్త :** ఏపి, తెలంగాణ రాష్ట్రాలలో ముందస్తు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎంఐఎం సిద్ధంగా ఉందని ఆ పార్టీ నాయకులు షేక్.మౌలాలి, మస్తాన్‌వలి, కరిముల్లాలు అన్నారు. హైదరాబాద్‌లో జరిగిన పార్టీ అధినేత అసవుద్దీన్ ఒవైసితో సమావేశం అనంతరం వారు మాట్లాడారు. ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని అధినాయకత్వం కార్యకర్తలకు పిలుపునిచ్చిందన్నారు. ప్రతి నియోజకవర్గంలో బలమైన అభ్యర్థుల కోసం అన్వేషణ చేస్తున్నట్లు తెలిపారు. గ్రామస్థాయి నుండి పట్టణం వరకు ఎంఐఎం బలోపేతంగా ఉండాలని, అందుకు తగిన కృషి జరగాలన్నారు. పార్టీ పటిష్ఠ కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలన్నారు. ఎంఐఎం పార్టీ కేవలం ముస్లింల అభివృద్ధి కోసమే కాకుండా పేద ప్రజల కోసం పని చేస్తుందని తెలిపారు. ప్రజలకు సంబంధించిన సమస్యలపై కార్యక్రమాలు నిర్వహించాలని అధినాయకత్వం సూచించిందని నాయకులు కరిముల్లా, రియాజ్, మస్తాన్‌వలి, మౌలాలి తెలియజేశారు.



# టిడిపి నాయకులు లక్ష్మీనారాయణ కుటుంబానికి పరామర్శ

**నరసరావుపేట, అక్టోబర్ 11 ప్రభాతవార్త :**
జిల్లా తెలుగుదేశంపార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ రావెళ్ళ లక్ష్మీనారాయణ ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. లక్ష్మీనారాయణ కుమారుడు, కుమార్తెను ఓదార్చారు. ఈ సందర్భంగా మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ రావెళ్ళ మృతి పార్టీకి తీరని లోటన్నారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా పార్టీ అండగా ఉంటుందన్నారు. ఆయన మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేములపల్లి వెంకటనరసయ్య, కొల్లి బ్రహ్మయ్య, కడియాల రమేష్, కుమ్మెత కోటిరెడ్డి, కడియం కోటి సుబ్బారావు పాల్గొన్నారు.

# పేదల హృదయాల్లో సిఎం జగన్‌కు చెరగని స్థానం

**మంగళగిరి, అక్టోబర్ 11, ప్రభాతవార్త :**
పేదల హృదయాల్లో సీఎం జగన్ చెరగని స్థానం సంపాదించుకున్నారని,ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలో కొత్త నాటకాలాడుతున్నారని ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి(ఆర్కే) అన్నారు. నగరంలోని గోపాలకృష్ణ సినీథియేటర్ వద్ద 18వ సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువరు మహిళలు ఎమ్మెల్యే ఆర్కేకు హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్ళి అప్యాయంగా చిరునవ్వుతో పేద ప్రజలను పలకరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ సమస్య, వీధిలైట్ల సమస్య, ఇళ్ళ స్థలాల సమస్యలు చెప్పుకున్నారు. సమస్యలను వీలైనంత త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు.



# హర్షవర్ధన్ కోసం కృష్ణానదిలో కొనసాగుతున్న గాలింపు

**కొల్లిపర, అక్టోబరు 11 ప్రభాతవార్త:** గత 10 రోజుల క్రితం ప్రమాదవశాత్తు కాలుజారి కృష్ణానదిలో కొట్టుకు పోయి గల్లంతైన కర్రె హర్షవర్ధన్ (21) కోసం పోలీస్ అధికారులు, రెవిన్యూ అధికారులు గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ఆచూకీ దొరకలేదు. మంగళవారం కూడా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ స్రవంతీరాయ్ ఆధ్వర్యంలో రూరల్ సిఐ సుబ్రమణ్యం, తెనాలి టూటౌన్ సిఐ కోటేశ్వరరావు, ఎస్ఐలు రవీంద్రరెడ్డి, కలగయ్య, ఉమామహేశ్వరరావు, నాగేశ్వరరావు, మరియు సిబ్బంది 5 బృందాలుగా ఏర్పడి కృష్ణానదిలో పులిగడ్డ, విశ్వనందపురం, ఉల్లిపాలెం, హంసలదీవి వరకు హర్షవర్ధన్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.



# పారిశుద్ధ్యంపై తగిన శ్రద్ధ తీసుకోవాలి

**కొల్లిపర, అక్టోబరు 11 ప్రభాతవార్త:**
వాతావరణంలో వస్తున్న మార్పుల వలన ప్రజలకు అంటు వ్యాధులు వచ్చే అవకాశం ఉంది కావున గామాల్లో పారిశుద్ధ్యంపై తగిన శ్రద్ధ తీసుకోవాలని జెడ్‌పి సీఈఓ గజ్జెల శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రం కొల్లిపర జగనన్న స్వచ్ఛ సంకల్పం సంపద తయారీ కేంద్రాన్ని ఆయన తనిఖీ నిర్వహించి సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రోడ్డు పక్కన చెత్తచెదారం లేకుండా చూచుకోవాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ నాంచారయ్య, ఎంపిడిఓ శ్రీనివాసులు, కార్యదర్శులు భార్గవ్, మాధురి, ఉషా తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగించాలి

**కొల్లిపర, అక్టోబరు 11 ప్రభాతవార్త:**
పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగించాలని ఎంపిడిఓ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బొమ్ముువాని పాలెంలో సచివాలయాన్ని తహశీల్దార్ నాంచారయ్యతో కలసి తనిఖీ నిర్వహించారు. రికార్డులు పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది బాధ్యతగా పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. తహశీల్దార్ నాంచారయ్య మాట్లాడుతూ సచివాలయానికి వచ్చిన ప్రతి దరఖాసులును పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి మృత్యుంజయరావు, వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.



రికార్డులు తనిఖీ చేస్తున్న అధికారులు

# జగనన్న స్వచ్ఛ సంకల్పంపై ప్రజలకు అవగాహన కలిగించాలి

**కొల్లిపర, అక్టోబరు 11 ప్రభాతవార్త:** జగనన్న స్వచ్ఛ సంకల్పంను అత్యంత ప్రాధాన్యత కార్యక్రమంగా పరిగణించి దానిపై ప్రజలకు అవగాహన కలిగించాలని జిల్లా పంచాయతీ అధికారి



ఆర్. కేశవరెడ్డి అన్నారు. మండల పరిధిలోని తూములూరులో జగనన్న స్వచ్ఛ సంకల్ప తయారీ కంద్రాన్ని ఆయన పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా శేశవరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అరుణాబాయి, ఉప సర్పంచ్ మర్రెడ్డి బ్రహ్మారెడ్డి, ఈఓపిఆర్‌డి సమతావాణి, పంచాయతీ కార్యదర్శి రవి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేట రోటరీక్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం

**చిలకలూరిపేట, అక్టోబరు11, ప్రభాతవార్త:**
చిలకలూరిపటే రోటరిక్లబ్ ఆధ్వర్యంలో పండరీపురంలోని బిఆర్ఐజి హైస్కూల్‌లో అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చరిత్ర ఉపన్యాసకులు తోటకూర వెంకటనారాయణ పాల్గొని నేటి మహిళలు, బాలికలు సమాజంలో ప్రశాంతంగా ఉండటానికి నాటి సమాజసేవకులైన రాజా రామ్మోహన్‌రాయ్, కందుకూరి వీరేశలింగం పంతులు తదితరులు చేసిన కృషి అని వివరించారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే మహిళాభివృద్ధి జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు శానిటరీ ప్యాడ్స్‌ను అందచేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీచేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు తాళ్ల అంజిరెడ్డి, హరిదాసులు శ్రీనివాసరావు, రోటరి డైరక్టర్ తొట్టెంపూడి వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయుడు జివి రమణారావు పాల్గొనా న్నరు.

# 22వ వార్డులో సమస్యలు పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి

**చిలకలూరిపేట, అక్టోబరు11, ప్రభాతవార్త:** పట్టణంలోని 22వ వార్డు పరిధిలో పలు సమస్యలను పరిష్కరించమని మంగళవారం మున్సిపల్ కమీషనర్ చక్కల గోవిందరావు, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫానీలకు ఆ వార్డుకు చెందిన టిడిపి కౌన్సిలర్ కూనల లక్ష్మీ ప్రమీల, టిడిపి రాష్ట్ర తెలుగుయువత కార్యదర్శి మద్దిబోయిన శివలు వినతిపత్రం అందచేశారు. వార్డు పరిధిలో అంతర్గత పైపు నిర్మాణం కోసం రోడ్‌ను పగలకొట్టడం జరిగిందని, ఆ రోడ్లను కొంతవరకు ప్యాచ్‌వర్క్ చేసి మరికొంత దూరం వాటిని వెయ్యలేదని పేర్కొన్నారు. ఆ కారణంగా ఆరోడ్‌లో ప్రజలు నడవాలనా న్న, ద్విచక్రవాహనాలు ప్రయాణించాలన్నా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతున్నారని తెలియచేశారు. గాంధీపేట 2వలైను యందు రోడు పగులగొట్టి పైపు లైన్లు వేసిన తరువాత కూడా రోడ్డుకు మరమ్మత్తులు చేయలేదని అన్నారు. అదేవిధంగా వార్డు పరిధిలో కుక్కల బెడద విపరీతంగా ఉందని, ఇటీవల కుక్కలు వార్డు ప్రజలపై దాడిచేస్తున్న సంఘటనలు జరుగుతున్నాయని, వెంటనే తగు చర్యలు తీసుకోవాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. వెంటనే తగు చర్యలు తీసుకుంటామని కమీషనర్ వారికి హామీ ఇచ్చారు.



# పంటలో తెగుళ్ళు, పురుగుల నివాణపై ఐసిఆర్‌పిలకు శిక్షణ

**యడ్లపాడు, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** యడ్లపాడు గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ రైతులకు ఐసిఆర్‌పిలకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించటం జరిగిందని మండల ప్రకృతి వ్యవసాయ ఇన్‌ఛార్జీ ఎమ్ అబ్బులు తెలిపారు. ఈ శిక్షణలో పల్నాడు జిల్లా పరిధిలోని సొలస, పెదకూరపాడు, గుత్తికొండ, పేరూడుపాడు, గంగిరెడ్డిపాలెం గ్రామాలకు చెందిన ఐసిఆర్‌పిలు పాల్గొనటం జరిగిందని, శిక్షణ పొందిన శిక్షకులు ఓంకార్ అవగాహన కలుగజేయటం జరిగిందన్నారు. ముఖ్యంగా పత్తిలో రసం పీల్చేపురుగులు అకులను కాయలను తినే పురుగులు నివారణ ఏవిధంగా అరికట్టాలనే అంశాలపై వివరించటం జరిగిందన్నారు. అంతరపంటలు వేయడం వలన ఎక్కువ శాతం పురుగులను నివారించవచ్చునని, భూమిలో కర్బన శాతం తక్కువగా ఉండటం వలన పంటలకు తెగుళ్ళు వస్తున్నాయని, పేనుబంక నివారణకు పంటవేసిన 20రోజుల నుండి నీమాస్త్రం వేపనూనే, వేపగింజల కషాయం పిచికారి చేయాలన్నారు. ప్రకృతి వ్యవసాయ యాజమాన్య పద్ధతులు ప్రతి రైతు తెలుసుకొని పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐలయ్య, శైలజ, మరియు ఐసిఆర్‌పిలు పాల్గొన్నారు.



# రూబేను, ఇస్సాక్ కుటుంబ సభ్యులకు 'ప్రత్తిపాటి' పరామర్శ

**యడ్లపాడు, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొండవీడు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బాదపడుతూ మృతి చెందిన గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకులు దర్నాసి రూబేను, కంచర్ల ఇస్సాక్ కుటుంబ సభ్యులను మాజీ మంత్రి తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు పరామర్శించారు. మంగళవారం అయన గ్రామంలో పర్యటించి వారి కుటుంబ సభ్యులను కలసి మృతికి గల కారణాలను అడిగితెల్సుకొని, వారికి ధైర్యంగా ఉండాలని తెలపటం జరిగింది. వారి కుటుంబాలకు తన ప్రగాడ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలు ఎప్పుడూ అండగా ఉంటానని పేర్కొన్నారు. అయనతోపాటు మండల పార్టీ అధ్యక్షుడు ఎమ్ నాగేశ్వరరావు, ప్రముఖ న్యాయవాధి పల్నాడు జిల్లా కార్యదర్శి ఎంబిటి వహాబ్, నాదెండ్ల మండల పార్టీ అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, గట్టినేని రమేష్, గ్రామ, మండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అంకమ్మ మృతికి 'ప్రత్తిపాటి' సంతాపం

**యడ్లపాడు, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చెంఘీస్కాన్‌పేట గ్రామంలోని తెలుగు దేశం పార్టీ నాయకులు పూజల సుబ్బారావు తల్లి అయిన అంకమ్మ మృతి చెందటం జరిగింది. విషయం తెల్సుకున్న తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు మరియు మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మంగళవారం వారినివాసానికి వెళ్లి అంకమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండల పార్టీ అధ్యక్షుడు ఎమ్ నాగేశ్వరరావు, ప్రముఖ న్యాయవాధి పల్నాడు జిల్లా కార్యదర్శి ఎంబిటి వహాబ్, నాదెండ్ల మండల పార్టీ అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, గట్టినేని రమేష్, గ్రామ, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి కార్యాలయం ఎదుట ధర్నా

**నరసరావుపేట టౌన్, అక్టోబర్ 11 ప్రభాతవార్త :** ఎల్ఐసి కార్యాలయం ఎదుట మంగళవారం ఎల్ఐసి ఏజెంట్లు ధర్నా చేశారు. ఆల్ ఇండియా లియోపి జేఏసి పిలుపు మేరకు ఈ కార్యక్రమం జరిగింది. పాలసీదారులకు బోనస్ పెంచాలని, లోన్, రివైవల్ పై వడ్డీ రేటు తగ్గించాలని, ప్రీమియంపై జిఎస్‌టి ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఏజెంట్లకు గ్రాడ్యుటి, గ్రూప్ ఇన్సూరెన్స్, టర్మ్ ఇన్సరెన్స్ పెంచాలన్నారు. ఏజెంట్లకు వెల్ఫేర్ ఫండ్ కల్పించాలన్నారు. ఏజెంట్లందరికీ గ్రూప్ మెడిక్లైమ్ ఇవ్వాలన్నారు. 11వతేదీ నుండి 14వతేదీ వరకు ధర్నా చేయడం జరుగుతుందని అధ్యక్షులు పులిపాటి రమేష్, కార్యదర్శి వేల్పుల కోటేశ్వరరావు, నాయకులు మిట్టా శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఏవీ సీతారామయ్య, రామచౌడారెడ్డి, మల్లికార్జునరావు, ఏజెంట్లు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో ప్రచారం

**నరసరావుపేట టౌన్, అక్టోబర్ 11 ప్రభాతవార్త :** సిపిఐ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని మంగళవారం పట్టణంలో నిర్వహించారు. పార్టీ 24వ జాతీయ మహాసభలను పురస్కరించుకొని ప్రజా నాట్యమండలి కళాకారుల బృందం విస్తృతంగా పర్యటన, ప్రచారం నిర్వహించింది. పార్టీ జిల్లా కార్యదర్శి మారుతీవరప్రసాద్, సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, రామకృష్ణ, అశోక్‌కుమార్, వైదన వెంకట్, సత్యనారాయణరాజు, నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం : టిడిపి

నరసరావుపేట, అక్టోబర్ 11 ప్రభాతవార్త : రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని ఆ పార్టీ నాయకులు దారునాయక్, గొట్టిపాటి జనార్ధన్‌బాబులు అన్నారు. స్థానిక జిల్లా కార్యాలయంలో మంగళవారం వారు మాట్లాడారు. అధికారంలోకి వచ్చి మూడున్నర ఏళ్ళు గడుస్తున్నా వైకాపా ప్రభుత్వం చేసింది ఏమి లేదన్నారు. చంద్రబాబు రాష్ట్రం కొరకు అమరావతిని రాజధానిగా అభివృద్ధి చేశారన్నారు. దేశ ప్రధాని శంఖుస్థాపన చేయడం జరిగిందన్నారు. అటువంటి రాజధానిని ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. మూడు రాజధానుల పేరుతో ప్రభుత్వం ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతుందన్నారు. విశాఖపట్నం సమీపంలో ఉన్న భూములను వైకాపా నాయకులు ఆక్రమించుకుంటున్నారని తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు అవినీతిలో ఉన్నారని ఈ సందర్భంగా నాయకులు దారునాయక్, గొట్టిపాటి జనార్ధన్‌బాబులు ఆరోపించారు.

# ఆటోనగర్ పనుల్లో జాప్యంపై మంత్రి రజనీ ఆగ్రహం

**చిలకలూరిపేట, అక్టోబరు11, ప్రభాతవార్త:** ఆటోనగర్ పనుల జాప్యంపై సంబందిత అధికారులపై రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం తన కార్యాలయంలో అధికారులతో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ నెలరోజులలో ఆటోనగర్ పనులు పూర్తవ్వాలని, ప్రభుత్వ విభాగాలన్నీ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. క్యాబినెట్ ఆమోదం పొందాక కూడా జాప్యం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. సమస్యలు పరిష్కారం కాకపోతే చర్యలు తప్పవని మంత్రి అధికారులను హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఆటోనగర్‌కు శ్రీకారం చుట్టారని, ప్రభుత్వ



అధికారులతో ఆటో నగర్‌పై సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి విడదల రజిని

లక్ష్యాలను నెరవేర్చాల్సిన బాధ్యత అధికారులదేనని మంత్రి స్పష్టం చేశారు. ఆటోనగర్ ఏర్పాటుకు పోతవరం గ్రామం వద్ద 42 ఎకరాల భూమిని కేటాయించామని, ఇందులో 28 ఎకరాలలో ప్లాట్లు అభివృద్ధి చేశామని తెలిపారు. మొత్తం 650 ప్లాట్లు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఇప్పటికే 50 కోట్ల వ్యయంతో ఆటోనగర్‌లో అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు. తొలిదశ అభివృద్ధిలో భాగంగా 28 ఎకరాలలో ప్లాట్లు పూర్తయ్యాయని, మరో 14 ఎకరాలలో మలిదశలో పూర్తి చేస్తామన్నారు. వాగు పోరంబాకు భూమికి డ్రైనేజి విభాగం యన్ఓసి ఇచ్చాక ఎపిఐఐసికి భూబదలాయింపు జరిగిందన్నారు. దీనికి గతంలోనే క్యాబినెట్ ఆమోదం కూడా తీసుకున్నామని మంత్రి వివరించారు. ఆటోనగర్ సమస్యల పరిష్కారంలో అధికారుల మధ్య సమన్వయం లోపించిందని, అన్ని విభాగాలు కలసి సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. డ్రైనేజి, ఎపిఐఐసి విభాగాల అధికారులు కలసివెళ్లి డ్రైనేజిని అభివృద్ధి చేయాల్సిన ప్రాంతాన్ని చూడాలని, అంచనాలు రూపొందించి ఆమోదంకోసం పంపాలని ఆదేశించారు. రూ40 లక్షల వరకూ ఖర్చుఅవుతుందని డ్రైనేజి అధికారులు తెలపగా వెంటనే పనులు ప్రారంభించాలని ఎపిఐఐసి అధికారులను మంత్రి ఆదేశించారు. భూబదలాయింపు ప్రక్రియ కూడా 10రోజులలోపు పూర్తికావాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్‌డిఓ శేషిరెడ్డి, తహసిల్దార్ సుజాత, ఎపిఐఐసి జియం గోపికృష్ణ, డిజియం ప్రసాద్, డ్రైనేజి ఈఈ మురళికృష్ణ, డిఈ మల్లిఖార్జునరావు, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మద్దిరాల విశ్వనాథం, మున్సిపల్ వలేటి వెంకటేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, రాష్ట్ర ముస్లిం కార్పోరేషన్ డైరక్టర్ షేక్ దరియావలి, ముస్లిం మైనారిటి సెల్ అధ్యక్షుడు బేరింగ్ మౌలాలి, కో ఆప్షన్ సభ్యుడు భక్షు మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# 'రావెళ్ల' కుటుంబానికి 'ప్రత్తిపాటి' పరామర్శ

**చిలకలూరిపేట, అక్టోబరు11, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ సీనియర్‌నాయకులు, ప్రముఖ న్యాయవాది, పల్నాడు జిల్లా టిడిపి లీగల్‌సెల్ అధ్యక్షుడు రావెళ్ల లక్ష్మీనారాయణ ఇటీవల మరణించిన సంగతి విదితమే. కాగా వారి నివాసానికి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మంగళ వారం వెళ్లి లక్ష్మీనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రత్తిపాటితో పాటు నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు, నాదెండ్ల మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, యడ్లపాడు మండల టిడిపి అధ్యక్షుడు ముద్దన నాగేశ్వరరావు, టిడిపి నాయకులు యంబిటి వహబ్, గట్టినేని రమేష్, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



# ములాయంసింగ్ యాదవ్‌కు బిసి సంఘం నివాళి

**చిలకలూరిపేటటౌన్, అక్టోబరు11, ప్రభాతవార్త:** ఉత్తరప్రదేశ్ మాజీముఖ్యమంత్రి ములాయంసింగ్ యాదవ్ ఆకస్మిక మృతిపట్ల నియోజకవర్గానికి చెందిన పలు బిసి సంఘాల నాయకులు మంగళవారం సంతాపం వెలిబుచ్చారు. పట్టణంలోని జ్యోతిరావుపూలే చైతన్య సేవాసంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో ములాయంసింగ్ చిత్రపటానికి సంఘనాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్‌లో బిసిల హక్కులకోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు ములాయం సింగ్ యాదవ్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు మద్దుల వెంకటకోటయ్య, పూలే చైతన్య సేవాసంఘం అధ్యక్షుడు ఉప్పాల బాస్కరరావు, ఉపాధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షుడు గోరంట్ల నారాయణరావు, బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఆరాధ్యుల రామకృష్ణ, మహిళ అధ్యక్షురాలు తెప్పలి కాసులు, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మాదాసు పృథ్వీసాయి, కొండ్రముట్ల నాగేశ్వరరావు, రాచపూడి వెంకట్, పోటు శ్రీనివాసరావు, ఉండవల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# వైకాపా పాలనలో మహిళలకు రక్షణలేదు

## -మహిళా తెదేపా విమర్శ

**చిలకలూరిపేట, అక్టోబరు11, ప్రభాతవార్త:** వైసిపి ప్రభుత్వంలో మహిళలకు రక్షణలేకుండా పోయిందని టిడిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా అన్నారు. సోమవారం రాత్రి టిడిపి కార్యాలయంలో రాష్ట్రంలో మహిళలపై జరుగుచున్న దాడులకు నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శన



నిర్వహించారు. ఈ సందర్భంగా జరీనా సుల్తానా మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో దేవిక అనే విద్యార్థి మీద ఒక మానవ మృగం ప్రేమంచలేదని తెగనరికిన సంఘటన ఎంతో బాదించిందని ఆమె పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు తరచూ రాష్ట్రంలో జరుగుచున్నా ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుందని విమర్శించారు. ఇటీవల పల్నాడు జిల్లాలో విద్యార్థినిపై ఆ హాస్టల్ వార్డెన్ కొన్ని నెలలుగా ఇబ్బందులకు గురిచేసిన కారణంగా ఆ విద్యార్థిని గర్భం దాల్చడంతో అబార్షన్ చేయించిన సంఘటన వెలుగులోకి వచ్చిందన్నారు. రాష్ట్రంలో అత్యాచారాలు, మానభంగాలు, బెదిరింపులు చేస్తుంటే పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. ఇటీవల కుక్కకాటుకు గురి అయినవారికి ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంజెక్షన్లు లేవని చెప్పిన సంఘటన వెద్యశాఖలో చూస్తున్నామన్నారు. దిశా చట్టం మహిళలకు రక్షణగా ఉంటుందని చెప్పుకునే వైసిపి నాయకులు ఏమయ్యారని ఆమె ప్రశ్నించారు. పట్టణ పార్టీ మహిళా అధ్యక్షురాలు అనితాబాయి, మహిళా నాయకులు అమరా రమదేవి, పోపూరి లక్ష్మీ, రాయి పద్మ, జరపల లక్ష్మీబాయి, వీరకుమారి, సా త్రితిబాయి, కాసులమ్మ, మాధవి, టిడిపి మహిళా కౌన్సిలర్లు కొత్తకుమారి, జంగా సుజాత, కూనల లక్ష్మీ ప్రమీల, కంచర్ల కరుణ పాల్గొన్నారు.

# పండరీపురం రోటరీక్లబ్‌చే విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

**చిలకలూరిపేట, అక్టోబరు11, ప్రభాతవార్త:** పండరీపురం రోటరిక్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని సుగాలికాలనీలో ఉన్న మున్సిపల్ హైస్కూలులో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థుల కోసం 120 భోజన ప్లేట్లను పంపిణీచేశారు. క్లబ్ సభ్యులు ఆల దాసునాయన, కొమ్మాలపాటి మనోజ్‌కుమార్‌ల ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షుడు పోలిశెట్టి రాఘవయ్య తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు డాక్టర్ మధులత, డైటిషియన్ యం ఇందిర పలు విషయాలపై పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి రంగానాయక్, క్లబ్ డైరక్టర్లు మాదినేని లింగయ్య చౌదరి, బి చెంచుపున్నయ్య, లంకా ఆదినారాయణ రెడ్డి, దినేష్‌రెడ్డి, కెయస్‌ఆర్ ఎపి రాజు, అలంగార్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



